ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు
విడి పత్రిక — 0–18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికకూడా 18 పైసలే)

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62–80	70–00
ఆరు మాసములకు—	రు. 31–40	35–00
మూడు మాసములకు—	రు. 16–20	18–00
1 మాసమునకు —	రు. 5–40	—

ఉదయం ...
విజయవాడ
బుధవారం
3-4-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 2
పుటలు : 4
వెల : 18 పైసలు

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలని
బాపాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రతన్ బజార్, మద్రాసు-3.

ఈ నెల 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శన: వివిధ సంఘాల నాయకుల ప్రకటన

"వచ్చాంపో! ధరలు ముందుకు తగ్గుతాయన్న ఆశ కూడా లేకుండా పోయింది ఈ వార్తతో!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2. ధరలను తగ్గించడానికి, అధిక ధరల భత్యాన్ని, కేంద్ర ప్రభుత్వరేట్లకు పెంచడానికి, నెలకు కనీస వేతనం రు. 250 ఉండటానికి, హైదరాబాదు నగరంలో ఉండే ఉద్యోగులకు కేంద్ర రేట్ల ప్రకారం ప్రత్యేక భత్యం ఇవ్వించడానికి రెండు లక్షలాపై జనాభాగల పట్టణాలలో 15 శాతం ఇంటి అద్దె భత్యం పెంచడానికి, శ్రీ ఐ. బి. రామకృష్ణరావును శ్రీ కె. ఆర్. అమానుల్లాను, సర్వీసునుంచి ఆ పద్దతిలో తీసివేసిన ఇతర ఉద్యోగులను మళ్లీ ఉద్యోగంలో చేర్చుకోడానికి ఏప్రిల్ 9 నుంచి ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనలు జరపడానికి తీర్మానించారు.

ఈ కార్యక్రమ సాధనకు సంయుక్త కార్యాచరణమండలి సమావేశకర్తగా శ్రీ ఎ. శ్యాసుందరరావు నియమించబడ్డారు. ప్రజాప్రభుత్వం వచ్చి కొన్ని మాసాలయినా ఉద్యోగుల కష్టాలను గమనించలేదనీ, ధరలు నిత్యమూ పెరిగిపోతున్నాయనీ, అందుకోసం ప్రభుత్వానికి తెలియజెప్పడానికి ఇటువంటి ఉద్యమం ప్రారంభించక తప్పడంలేదనీ ప్రభుత్వ ఉద్యోగుల వివిధ సంస్థల నాయకులు సర్వశ్రీ ఐ. బి. రామకృష్ణారావు, ఎ. శ్యామసుందరరావు, వి. భద్రయ్య, జి. బాలస్వామి, జి. రామచందర్, వి. వీరాస్వామి, మజీద్ సిద్దికీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

—.o.—

విజయవాడలో బుధవారం హర్తాల్

విజయవాడ, ఏప్రిల్ 2 : ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల మూడు బుధవారం జరిగే సంపూర్ణ హర్తాల్‌లో తమ సంఘ సభ్యులు చేరగలరని, ఆలోజన కాఫీ—భోజన హోటళ్ళు తెరవరాదని ఏకగ్రీవంగా నిర్ణయించారని విజయవాడ హోటళ్ళ యజమానుల సంఘంవారు ప్రకటించారు.

ఈ హర్తాల్‌ని జరుగకుండా చేయాలని కోరుతూ కృష్ణాజిల్లా సోషలిస్టుపార్టీ, పట్టణ కమ్యూనిస్టుపార్టీ, పెక్కు విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు విజ్ఞప్తి ప్రకటనలు చేశారు.

—:o:—

ఆటో డ్రైవర్‌చే టూరిస్టు దోపిడి

మైసూరు, ఏప్రిల్ 2 : ఢిల్లీనుంచి మైసూరు చూడవచ్చిన రాజశేఖర్ అనే టూరిస్టును ఒక ఆటో రిక్షా వ్యక్తి మానస గంగోత్రికి తీసుకువెళ్లి, మాటిడిచెట్టుకు కట్టివేసి, అతనివద్దనుంచి నాలుగువందల రూపాయల రొక్కం, రెండు బంగారు ఉంగరాలు దోచుకున్నాడు.

కొంతసేపు తర్వాత ఆదారిన వెడుతున్నవారు అతని దురవస్థచూసి, కట్టు విప్పడిని పోలీసు స్టేషన్‌కు పంపారని పోలీసులు తెలియజేశారు.

'75 జూన్‌నాటికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థలసేకరణ పూర్తి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 2 : విశాఖపట్నంలో నెలకొల్పబడే ఉక్కు కర్మాగారానికి అవసరమైన 9700 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం సుమారు 2 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించి 1975 జూన్ నాటికి సేకరిస్తుంది.

ఉక్కు కర్మాగారానికి 5700 ఎకరాల భూమి అవసరం. వనపర్తి టౌన్‌షిప్ నిర్మాణానికి 400 ఎకరాలు అవసరం.

ఈ నెలాఖరుకు 3500 ఎకరాలకు పైగా భూమి స్వాధీనపర్చుకోబడుతుంది. మిగిలిన 6200 ఎకరాల భూమి 1975 జూన్ ఆఖరు నాటికి స్వాధీనపర్చుకోబడుతుంది.

రైల్వే అధికారులను సుమారు 2 వేల ఎకరాల భూమి అవసరం. కర్మాగారం ప్రతిపాదిక వ్యవస్థ తయారీ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత గనక అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి 3 వందల ఎకరాల అవసరం.

ఈ ఉక్కు కర్మాగారం 650 కోట్ల రూపాయల పెట్టుబడితో సాలుకు 20 లక్షల టన్నుల "లిక్విడ్ స్టీల్" ఉత్పత్తికి ప్రారంభంలో ఉద్దేశించబడింది అధికారి ఒకరు తెలిపారు. జరగించబడిన కార్యక్రమం ప్రకారం 30 లక్షల టన్నుల "లిక్విడ్ స్టీల్" ఉత్పత్తిచేస్తుంది దీనికి 9 వందల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

ఈ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభించేనాటికి ఖర్చు 1100 కోట్ల రూపాయలకు పెరగవచ్చు. గోదావరినుంచి విశాఖకు నీరు సరఫరా చేయడానికి మరో 30 కోట్ల రూపాయలు, విద్యుదుత్పత్తి రుసుంతాలు మొదలయిన వాటికి 50 కోట్ల రూపాయలు అవసరమవుతాయి.

ఎగుమతులతో దిగుమతులకు లంకె

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కేంద్రప్రభుత్వం తన కొత్త దిగుమతి విధానాన్ని నేడు లోక్‌సభలో ప్రకటించింది. దీని ప్రకారం దిగుమతుల కేటాయింపులు చమురు సంక్షోభం దుష్ప్రభావ ఈ ఏడాది చేపట్టనున్న ఎగుమతులకు ముడిపెట్టడం జరిగింది.

ఎంక చేయబడే పారిశ్రామిక విభాగాలు పెరింకగా సరుకులను ఎగుమతి చేయడానికి కొత్త ఎగుమతుల అవకాశాలను పెంపొందించుకోడానికి నీలుగా పరిశ్రమల శాఖో సంప్రతించి నిర్దిష్టమయిన పథకాలను రూపొందిస్తారు.

అయితే అవసరమయిన సాధన సంపత్తి వీలయినంతవరకు లభించేటట్లు చూడడానికి శాయశక్తులా ప్రయత్నించగలమని కీలక పరిశ్రమల వారికి ప్రభుత్వం ఇదే సమయంలో హామీ యిచ్చింది.

ముడి పదార్థాలు, విడిభాగాలు, మొదలయిన వాటిని దిగుమతి చేసుకోడానికి 59 కీలక పరిశ్రమలకు ప్రాధాన్యత ఇక ముందు కూడా కొనసాగుతుంది.

భారీ, లఘు పరిశ్రమల రంగంలోని కీలకపరిశ్రమలవారుఅరువుసాపాల ప్రాతిపదికపై విడిభాగాల దిగుమతి కోసం విడివిడిగా అర్జీలు పెట్టుకోవలసి వుంటుంది.

లైసెన్సింగ్ కాలంలో దరఖాస్తులను పెట్టుకోడానికి గడువులేదీ అనేది వుండదు.

యంత్రాల ఉత్పత్తి సంస్థలవారు తమ దరఖాస్తులలో చేసే వాదన న్యాయసమ్మతమయినదనే నమ్మకం ప్రభుత్వానికి కల్గినట్లయితే ఆ సంస్థలు వినియోగించే ముడి పదార్థాలు, విడిభాగాల విలువను మించిన విలువలో ముడి పదార్థాలు విడిభాగాల దిగుమతికి లైసెన్సులను మంజూరుచేయడం జరుగుతుంది. సూదులు, లోడ్లులోర్లు, ఉక్కు తీగలు, చక్రాలు, గొలుసులు, డీజిల్ రోడ్ రోలర్లు, యంత్రాలు, సోలిఫిక్ట్, మొదలయిన వాటిని ఉత్పత్తి చేసే పరిశ్రమలకు అవసరమయిన విడిభాగాల దిగుమతికి ప్రత్యేక ప్రాధాన్యాన్ని యిస్తారు.

టైర్లు, డీసెల్ ఆయిల్ సరఫరా క్రమబద్ధం

వరంగల్, ఏప్రిల్ 2 : టైర్లు, డీసెల్ ఆయిల్ సరఫరాను క్రమబద్ధం చేయడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు చెప్పారు.

శ్రీ చొక్కారావు నిన్న ఇక్కడ లారీ యజమానుల, డ్రయివర్ల సంఘం సన్మానానికి సమాధానం ఇస్తూ అంతర రాష్ట్ర లారీ సమ్మెట్లను మంజూరు చేయడంలో వోనర్ డ్రయివర్లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.

———.o.———

దక్షిణ మధ్య రైల్వే సర్వీసు కమీషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : దక్షిణ మధ్య రైల్వేకు విడిగా రైల్వే సర్వీస్ కమిషన్ 1974–75 లో నిర్వహించ కూడదని డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ మహమ్మద్ ఫజిత్యుల్లా లోక్‌సభలో ప్రకటించారు.

ఉపఖండంలో సుస్థిర శాంతికై కృషి: బంగ్లా విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : భారత ఉపఖండంలో శాంతి సాధనకు, సంబంధాలమెరుగుదలకు తోడ్పడే ఏ అంశాలపైనా చర్చించడానికి తాము సిద్ధంగానే ఉన్నామని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్‌హొస్సేన్ నేడిక్కడకు రాగానే పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

భారత్, పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య ఈ నెల 5వ తేదీన ఇక్కడ సమావేశం ప్రారంభం కావలసి ఉన్నది. కాని 6వ తేదీన ప్రారంభమవుతున్నది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం 5వ తేదీమధ్యాహ్నానికి ఢిల్లీ చేరుతున్నది.

ఢిల్లీ బస్సందం మేరకు ఈ త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేయబడిందని హొస్సేన్ అన్నారు.

1965 నుంచి పాక్ యుద్ధ నేరస్థులపై నిరాకరణ జరపాలన్న షేఖ్‌లకి హిత ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా అని ఒక విలేకరి అడుగగా ఈ అంశంపై కూడా తాము చర్చించగలమని సమాధానం చెప్పారు.

బాంబాయి వృద్ధునికి ఘన వైద్యం

బొంబాయి, ఏప్రిల్ 2 : కొల్హాపూర్ సివిల్ ఆస్పత్రిలో సుమారు ప్రస్తుతం 85 సంవత్సరాల వయస్కుడు వృద్ధుడికి కాలుమీదుగా ఎముక కాలిన గాయపడ్డ విక్షిప్త బాధతో లోగించడం జరిగిందని మహారాష్ట్ర రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ తెలియజేసుకుంటుంది.

ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ రఫిక్ జకారియా (సర్జికల్ వార్డు సమీపంలో ఈ విషయం విన్నవించారు. శాఖ అధికారి డాక్టర్ డి.వి. సుబేదార్ ప్రస్తుత పరిస్థితి ప్రభుత్వం ఘనం చేయడం జరుగుతుందని అయన చెప్పారు.

ఇప్పటివరకు అతనికి ఆ వృద్ధుడు కూర్చి 8వ వృద్ధుడు, ముగ్గురిని, తుంగిపోయారు కాలంగా పరిశీలించి నట్లు ప్రభుత్వానికి కాల్ అందించిన డాక్టర్ జకారియా తెలియ చేశారు.

దేశంలో ప్రభుత్వాలను పడగొట్టదలచిన శక్తులపట్ల అప్రమత్తత: దేశ ప్రజలకు ప్రధాని హెచ్చరిక

భువనేశ్వర్, ఏప్రిల్ 2 : వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలను పడగొట్టడానికి కొన్ని శక్తులు చేస్తున్న ప్రయత్నాలపట్ల అప్రమత్తంగా వుండాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న దేశ ప్రజలకు కాంగ్రెసు వాదులకు హెచ్చరిక చేశారు.

కొంత మందికి ప్రభుత్వాలను పడగొట్టడంలో సంతృప్తి కలుగడం శోచనీయం, హింసకాండను సమ్మెలను హర్తాళులను, సృష్టించడం ద్వారా కేంద్రంలో ప్రభుత్వాన్ని మార్చాలని వారు అంటున్నారని ఆమె చెప్పారు.

ప్రధాన మంత్రి నిన్న ఒరిస్సాలో పరదీప్ ఎరువుల కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. భూమిపూజ తరువాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగించారు. దేశంలో దవుర్జన్యపూరితమైన ఆందోళనలను రెచ్చగొట్టడానికి కొన్ని శక్తులు ముఖ్యంగా ప్రతిపక్షాలు, తదితరులు చేస్తున్న ప్రయత్నాలగురించి ఆమె ఈ సభలలో ప్రస్తావించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను వేళ్ళతోనే పెకిలించివేయగల ఇలాంటి దవుర్జన్యపూరితమైన ఆందోళనలతో సర్వోదయ నాయకులు, కార్యకర్తలు ఎలా చేతులు కలపగలరో తనకే ఆశ్చర్యంగా వున్నదని ఆమె అన్నారు.

శాంతియుతంగా నిరసనను ప్రకటించడానికి ప్రజలకుగల హక్కును నిరాకరించడాన్ని ప్రభుత్వం కొనసాగించినట్లయితే పార్టీలో మరియు ప్రదర్శనను నిర్వహించగలమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ చేసిన హెచ్చరిక గురించి ఆమె ప్రస్తావిస్తూ సర్వోదయ నాయకులు వ్యక్తిగతంగా దవుర్జన్యకాండకు పాల్పడక పోయినప్పటికీ, వారిచర్య వల్ల విచ్ఛిన్నకర శక్తులకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

ఆచార్య వినోబాభావేను ఇటీవల తామువార్తా సమావేశంలోని పెనార్ ఆశ్రమంలో కలుసుకొన్నామని తమ మధ్యలు కొంతమంది శాంతియుత ప్రదర్శనాల పేరిట గుజరాత్‌లో ఆందోళనలలో పాల్గొనడంపట్ల వినోబాజీ విచారాన్ని ప్రకటించారని ఆమె చెప్పారు.

కొంతమంది సర్వోదయ నాయకులు కార్యకర్తలు రాజకీయాలపట్ల ఆసక్తి చూపుతున్నారని, అది తప్పు కాకపోయినప్పటికీ, వారి చర్యలు దవుర్జన్యాన్ని ప్రోత్సహించేగా వుండరాదని ఆమె పేర్కొన్నారు.

పరదీప్ కర్మాగారంలో ఉద్యోగాల విషయంలో స్థానికులకు ప్రాధాన్యం లభించగలదని ఆమె హామీ యిచ్చారు. అయితే నిపుణులయిన పనివారు ఇతర రాష్ట్రాలనుంచి కూడా రాగలరని ఆమె చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పాలుల్లో క్రమశిక్షణారాహిత్యాన్ని, ఆపదేయతను అధిష్టాన వర్గం ఏ మాత్రం సహించబోదని స్పష్టంగా చెప్పారు.

ఆమాటకు వస్తే రాష్ట్రంలో రాజకీయ సుస్థిరత్వాన్ని సాధించడానికి తాజాగా ఎన్నికలను అవసరమయితే ఒకసారి కాదు పదిసార్లు జరుపుతాము అని ఆమె పేర్కొన్నారు.

పార్టీ క్రమశిక్షణారాహిత్యానికి గురి అవుతోందని దీనికి స్వస్తి చెప్పవలసిన సమయం ఆసన్నమయిందని ఆమె చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ రైళ్ల రాకపోకలను విచ్ఛిన్నం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు జాతీయ వ్యతిరేక మయినవని పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగులలో కొన్ని వర్గాలవారి ఒత్తిడికి లొంగిపోయి ప్రభుత్వ వేతనాలను రైళ్ల రాకపోకలను దెబ్బ తీయడానికి ప్రోత్సాహిస్తున్నదన్న అభిప్రాయాన్ని ప్రధాని ఖండించారు. వేతన సంఘం నివేదికలో కొన్ని వర్గాల రైల్వే సిబ్బందికి న్యాయం జరుగలేదని దీనిని నివారించడానికి ప్రభుత్వం కొన్ని సర్దుబాట్లు చేసినదని అమె చెప్పారు. అయితే కొన్ని వర్గాల ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారని ఆమె అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలకు ముందే గుజరాత్ శాసనసభకు ఎన్నికలు జరుతాయాలని అడుగగా నాకు తెలియదు అని ఆమె సమాధానమిచ్చారు.

తిపురలో సర్దుబాటు

అగర్తాలా, ఏప్రిల్ 2 : త్రిపురలో రాజకీయ నాయకత్వం మార్పు కోసం కాంగ్రెస్ శాసనసభా పక్షంలోని ఒక వర్గంవారు చేస్తున్న ప్రయత్నం ప్రస్తుతానికి నిలిచిపోయింది. కీలకమయిన సరిహద్దు రాష్ట్రంలో అస్థిరత్వ పరిస్థితులను సృష్టించవలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ శాసనసభాపక్షంలోని ప్రత్యర్థివర్గం వారికి గట్టి సలహా యివ్వడం మూలంగా ఈ పరిణామం సంభవించింది. ఈరంగంలో నాయకత్వాన్ని మార్చడంవల్ల ఇతర రాష్ట్రంపై కూడా దాని ప్రభావం పడగలదని ఆమె వారికి చెప్పారు.

గుజరాత్ సంఘటనలనుంచి గుణపాఠం నేర్చుకోవలసింది గా ఆమె వారికి హితవు చెప్పారు.

పెట్రోలు వ్యాగనులు మూడు దగ్ధం

గౌహతి, ఏప్రిల్ 2 : పెట్రోలియం పదార్థాలతో వస్తున్న ఒక గూడ్స్‌బండి నిన్న ఉదయం యిక్కడ పట్టాలు తప్పడంతో మూడు వ్యాగన్లు నిప్పు అంటుకుని, దగ్ధమైనాయి. దీనితో అసోం భారతంలో దేశంలోని ఇతర ప్రాంతాలకు రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటనలో ప్రాణనష్టం లేదు.

—:o:—

పెట్రోల రేషనింగ్‌కు కేంద్రం తిరస్కృతి

మద్రాసు, ఏప్రిల్ 2 : పెట్రోలుకు రేషనింగ్ పెట్టాలని తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్ నేడు శాసన సభలో చెప్పారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 2 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 3వ తేదీ ఉదయం విమానంలో విజయవాడ వెడతారు. ప్రధానమంత్రి రాక సందర్భంలో ఏర్పాట్లన్నీ అయిన పర్యవేక్షిస్తారు. 4వ తేదీ రాత్రి బయలుదేరి 5వ తేదీ ఉదయానికి తిరిగి హైదరాబాదు చేరుకుంటారు.

3వ తేదీ సాయంకాలం 5 గం.లకు విజయవాడ హాంటోరి మహిళా కళాశాల ద్వితీయ వార్షికోత్సవ సభలో పాల్గొంటారు. విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షత వహిస్తారు. పి. దుర్గయ్య, డి. మంత్రి శ్రీ సి.హెచ్. వెంకటరావు బహుమతిప్రదానం చేస్తారు.

దేశంలో విద్యుత్ కొరత వెంటనే తీరని స్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. సి. పంత్ దేశంలో విద్యుచ్ఛక్తి కొరత వెంటనే అంత మొందబోయేదన్న భయం ఇబ్బందులేదు.

శ్రీ పంత్ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ, 1974—75 లో విద్యుచ్ఛక్తి పరిస్థితి చెప్పుకోదగ్గంగా మెరుగుపడదం కొంతవరకు ఆందోళనపై ఆధారపడి వుంటుందని చెప్పారు. 1 ఈ సంవత్సరం విద్యుత్కాగారాలకిని 20 లక్షల కిలోవాట్లమేరకు పెంచాలన్న కార్యక్రమం వాస్తవరూపం దరించడం 2 రిజర్వాయర్లు నింపేంతగా వర్షములుపడ వాలు సంబంధం.

శ్రీ ఎస్. ఎం. బాలక్రిష్ణ, శ్రీ ఎన్. కె. పింటో, శ్రీ ఫణేంద్ర నాథ్ ప్రతిపాదించిన సవరణ తీర్మానాలకు సమాధానమిస్తూ అయన పై విధంగా చెప్పారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పశ్చిమ బెంగాల్ తమిళ ప్రాంతాల్లో విద్యుత్ కొరత తీవ్రతను గురించి, పరిశ్రమలు దోతిలి, ఉపాధి పరిస్థితిలపై దాని ప్రభావం గురించి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

వచ్చే వర్షాకాలంవరకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లు మొదలైన ప్రాంతాల్లో విద్యుత్ కొరత వుంటుందని శ్రీ పంత్ చెప్పారు. విద్యుత్ సరఫరా పరిశ్రమను పునర్వ్యవస్థీకరణ, ఈ సందర్భంగా ఏదో ఒక రకమైన కేంద్ర సంస్థ అవసరమా కాదా అన్న విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, రాష్ట్రంలో ఈ విషయం చర్చిస్తున్నామని అయన వివరించారు.

8 నుంచి బెంగాల్లో విద్యుత్ రేషనింగ్

కలకత్తా, ఏప్రిల్ 2 : ఏప్రిల్ 8 వ తేదీ నుంచి పశ్చిమబెంగాల్‌లో విద్యుచ్ఛక్తి రేషనింగ్ అమలు కానున్నది. విద్యుచ్ఛక్తి కొరత పూర్తిగా తీరుతున్నందున ఉత్పత్తి పెరుగుతున్నదని స్థితి ఏదుర్కొనడానికి ఈ పని జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

బొగ్గుగనులు, ఏప్రిల్ 2 : దురదృష్టవశాత్తు బొగ్గుగనులలో జరిగిన ప్రమాదాలు ఇప్పటికీ ఆగడంలేదు. ఇప్పటి వరకు ఇరవై ఒక్క ప్రమాదాలు జరిగి అయినవారు. నిన్నటి రోజు పరిధి స్థితిలో ఆరుగురు అయినారు. నిన్నటి రోజు పరిధి స్థితిలో ఆరుగురు అయినారు. నిన్నటి రోజు పరిధి స్థితిలో ఆరుగురు అయినారు.

ఏప్రిల్ ఫూల్సయిన ప్రసన్న బృందం

బెంగుళూరు, ఏప్రిల్ 2 : క్రికెట్‌పోటీలో ఇటీవల విజయం సాధించిన కర్నాటక క్రికెట్ బృందం కెప్టెన్ శ్రీ ఇ. ఎ. ఎస్. ప్రసన్న, ఆయన బృందంలోని కొందరు సభ్యులు, కొంటెగా పత్రికా రచయితలు నిన్న రాత్రి ఇక్కడ "ఏప్రిల్ ఫూల్స్" చేయబడ్డారు.

కంబ్రిటోపీ విజేతల గౌరవార్థం ఒక స్థానిక క్లబ్‌లో రాత్రి విందు అనంతరం పార్టీ భవనమునకు కర్నాటక సిబ్బందులు పత్రికా రచయితలలో కలిసి క్లబ్‌కు లాగా మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణ, అన్నాడాక్టి (ఫుటికరించిన అయిన పర్సనల్ అసిస్టెంట్ క్లబ్‌దగ్గరలేరు. ఆతిథ్యమివ్వబడిన పత్రికా రచయితలు దాదాపు అన్నమాట రాయేమనగా, ప్రస్తుతి విద్యార్థులు బయటయిని క్లబ్ మ్యాచ్‌లో వారికి చెప్పారు.

నిన్న ఏప్రిల్ ఒకటో తారీఖు అని గుర్తు తెచ్చుకున్న అభ్యాసితులు అన్నారనుంచి వెళ్లి పోయారు.

జనపత్ హోటల్లో దంపతుల శవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఇక్కడి జనపత్ హోటల్ లోపలంతస్తులోని ఒక గదిలో నిన్న ఉదయం ఒక యువకుడు, యువతి చనిపోయి వుండగా కనుగొనడం జరిగింది.

వారు డాక్టర్ శ్రీనివాస్, శ్రీమతి శ్రీనివాస్ అని పోలీసులు గుర్తించారు. అంతకు నాలుగురోజుల క్రిందటహోటల్‌లో దిగినప్పుడు వారిచ్చిన బొంబాయి చిరునామా సరైనదో కాదో బొంబాయి క్రైం బ్రాంచినుంచి తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

గదిలో బద్దలయిన మార్ఫిన్ సీసాలు కూడా దొరకాయని పోలీసులు తెలిపారు. మృతదేహాలను శవపరీక్షకు పంపారు.

కొచ్చిన్ వీధుల్లో దిగంబర ప్రదర్శన

కొచ్చిన్, ఏప్రిల్ 2 : ఇక్కడి లా కాలేజికి చెందిన నలుగురువిద్యార్థులు నిన్నసాయంత్రం బాగా జనసమ్మర్దంగా వుండే బ్రాడ్వేలో దిగంబరంగా పరుగెత్తి, ఆ సమయంలో దుకాణాల్లో వస్త్రాలు కొనుక్కుంటున్న వారిని, పోలీసులను దిగ్భ్రాంతుల్ని చేశారు.

అమెరికాలో దిగంబరంగా పరుగులెత్తిన వారు పాదరక్షలు ధరించారు. కేరళలో, బహుశా భారతదేశంలో యిలా జరగడం ఇదే తొలిసారి.

ఒకపక్క సందులోనుంచి అకస్మాత్తుగా బజారు మధ్యలోకి అవతరించిన ఈ దిగంబరులు అరకిలోమీటర్ దూరం పరుగెత్తి లా—కాలేజ హాస్టలులోనికి వెళ్ళిపోయారు.

పుణ్యక్షేత్రంలో చోరీ, ఘర్షణ: త్రొక్కిడి

బరోడా, ఏప్రిల్ 2 : ఇక్కడకు సుమారు 52 కిలో మీటర్లు దూరాన పాంచ్‌మహల్ జిల్లాలోపవగడ్‌కొండపై (పుణ్యక్షేత్రం) మొన్న సంభవించిన త్రొక్కిడిలో ముగ్గురు స్త్రీలు సహా ఐదుగురు వ్యక్తులు మరణించారు.

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా సుమారు 25 వేల మంది జనం ఆ కొండపైకి వెళ్ళారు. పవగడ్—బరోడాల మధ్య కమ్యూనికేషన్ సదుపాయాలు విచ్ఛిన్నం కావడంవల్ల పోలీసులకు ఇంతకుమించి వివరాలేమీ అందలేదు.

అయితే కొండమీద ఉన్న కాళికామాత ఆలయాన్ని సందర్శించడానికివెళ్ళి, సగం దూరం నుంచి తిరిగి వచ్చిన ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పినదానినిబట్టి, ఒక స్త్రీ మెడలో వున్న బంగారునగ దొంగిలించడానికి ప్రయత్నం జరిగిన దరిమిలా రెండువర్గాలవారి మధ్య సంఘర్షణ సంభవించి త్రొక్కిడికి దారి తీసిందని తెలిసింది.

రు.8 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఏప్రిల్ 2 : రాష్ట్రంలో 8 కోట్ల రూపాయల పెట్టుబడితో అయిదవ సంవత్సర ప్రణాళికా కాలంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి వివిధ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఈ విషయం వెల్లడిస్తూ, రాష్ట్రంలో పాడి పరిశ్రమ దినసరి పాలవినియోగశక్తి అయిదవ సంవత్సర ప్రణాళిక ఆఖరుకు 7 లక్షలలీటర్ల నుండి 12 లక్షల లీటర్లకు పెరగగలదని భావించబడుతున్నదని తెలియజేశారు.

గతంలో జరిగిన పెట్టుబడుల నుంచి గరిష్ఠ ప్రయోజనం పొందే నిమిత్తం నాల్గవ ప్రణాళికలో చేపట్టబడిన పాడికేంద్రాలను ఆయా ప్రాంతాలలో పాలసరఫరా, గిరాకీలను దృష్టిలో పెట్టుకొని గరిష్ఠస్థాయికి విస్తరించేందుకు అయిదవ ప్రణాళికలో ప్రాధాన్యత యివ్వబడుతుందని అయన వివరించారు.

సరిపోనా యంత్రాంగాన్ని సమకూర్చడం చేయడానికి, సహకార సంఘాలకు సహాయం సమకూర్చడానికి, చిన్నతరహా పాడిపరిశ్రమ పరికరాలను సరఫరా చెయ్యడానికి 58 లక్షల రూపాయలు కేటాయించబడుతున్నదని అధికార ప్రతినిధి చెప్పారు.

రాజమండ్రి, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, నిజామాబాద్, కరీంనగర్ పట్టణ

(మిగతా 2వ పేజీలో)

రైల్వేలకు పెద్ద నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : 1973 లో జరిగిన దవుర్జన్య పూరితమైన ఆందోళనలవల్ల భారత రైల్వేలకు రు. 13 కోట్ల మేరకు నష్టం సంభవించినట్టు లోక్‌సభలో ప్రకటన జరిగింది. దక్షతతో పనిచేయడం వగైరాల వల్ల ఈ నష్టాన్ని భర్తీచేసే ఏర్పాట్లు జరిగిన పని కూడా వివరించారు.

122 రైలుప్రమాదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : 1974 జనవరి ఫిబ్రవరిలో దేశంలో 122 రైలు ప్రమాదాలు జరిగినట్టు డిప్యూటీ రైల్వేమంత్రి శ్రీ మహమ్మద్‌షఫీక్యురేషి లోక్ సభలో ప్రకటించారు. ఇందులో 82 ప్రమాదాలురైలు పట్టాలు తప్పినవిగా వున్నాయన్నారు. ఈ 122 ప్రమాదాలను దర్యాప్తు జరుపగా 63 ప్రమాదాలు రైల్వే సిబ్బందివల్ల, 21 ప్రమాదాలు ఇతరులవల్లను, 18 ప్రమాదాలు పరికరాలు సరిగా పని చేయనందున సంభవించినట్టు తెలిసిందని, ఇంకా 5 కేసులు పరిశీలనలో కలవని కూడా అయిన వివరించారు.

టెలిగ్రాం అడ్రస్: "కోసెన్ బ్యాంకు" ఫోన్: 2025

ది కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్
రాజమండ్రి

స్వర్ణోత్సవ ఆహ్వానం: 1974 ఏప్రిల్ 4, గురువారం మధ్యాహ్నం 2 గంటలకు

ప్రారంభకులు: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు
అధ్యక్షులు: ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు
స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ: భవనములు-రహదారుల మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావుగారు
స్వర్ణోత్సవ ప్రాంగణ ప్రవేశ మహోత్సవము: సహ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. చైత్ర. శు. ఏకాదశి : 1974 వ సం. ఏప్రిల్ 3 బుధవారం బుధ : శుద్ధ ఏకాదశి: ప. 11.15, ఆశ్రేష : ఉ. 8.35, వర్జ్యం: రా. 7.44 మొదలు 9.13 వరకు.

1974 వ సం. ఏప్రిల్ 4 గురువారం గురు : శు. ద్వాదశి : ఉ. 8.47, మఘ : ఉ. 6.52, పుబ్ : తె.5.15, వర్జ్యం: ప.2.20 మొదలు 3.49 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి పేయకువికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. చైత్ర శు. ఏకాదశి: బుధవారం

రైల్వే సమ్మె

—:o:—

రైల్వేలో సమ్మె జరగటం సరికాదని ప్రధాన మంత్రి పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పారు. బొగ్గు, ఆహార ధాన్యాలు వంటి అత్యవసర పదార్థాల రవాణాదెబ్బతిని సామాన్య ప్రజలు ఇబ్బంది పడవలసివస్తుందని శ్రీమతి గాంధి అన్నారు. రైల్వే సిబ్బంది కోరికలు ఏ ప్రభుత్వమూ తీర్చనంత ఎక్కువగా ఉన్నాయని కూడా ప్రధాన మంత్రి అన్నారు. ఎవరో కొందరు దేశాన్ని బెదిరించగలగటం ఆమెకి నచ్చలేదని ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి అన్న కొన్ని మాటలని బట్టి గ్రహించవచ్చు. ఏ కాలంలోనయినా సమాజం మొత్తం మీద న్యాయమయినవిగా గుర్తింపబడే సిద్ధాంతాలని అనుసరించి వేతనాలు వగయిరాలని నిర్ణయించటానికి అధికారంలో ఉన్నవారు ప్రయత్నిస్తూ ఉంటారు. భారత దేశంలో ఇంతవరకు ఎటువంటి సిద్ధాంతానికీ స్థూలంగా నయినా ఒక స్వరూపం ఏర్పడిందనలేము. వివిధ సంస్థలలో ప్రభుత్వ శాఖలలో ఎంతో పెద్ద వ్యత్యాసాలు కల వేతనాలుఇవ్వటంజరుగుతోంది. కొన్ని ప్రయివేటు రంగంలోని సంస్థలు కొన్ని ప్రభుత్వ రంగంలోని సంస్థల కన్నా పెద్దవి. వీటిలో సమ్మెలు వచ్చినప్పుడు ప్రజలు బెదిరింపులకి గురి అవుతున్నారన్న వాదం అంతగా వినిపించదు. ఏదో ఒక రకం ఉత్పత్తిగాని, సేవగాని చేస్తున్న ఏ సంస్థ సరిగ్గా పని చెయ్యనప్పటికీ ఎందరికో ఇబ్బందులు కలుగక తప్పవు. అంతమాత్రాన సమ్మెలు చెయ్యరాదన్న వాదం అధిక ప్రచారంలో లేదు. సామాన్య ప్రజలకి కష్టం కలుగుతుంది కనుక రైల్వే సిబ్బంది సమ్మె పనికిరాదనటం సరికాదన్న అనుమానం కొందరికయినా కలగవచ్చు. 'రైల్వేలో కార్మిక సంఘాల నిర్వహణ, కొన్ని రకాల సిబ్బంది ఉద్యోగ పరిస్థితులు, కొన్ని కార్మిక సంఘాలకు ప్రభుత్వం వారు చేసుకున్న ఒప్పందాల అమలు — వీటిని గురించి అధికారంలో ఉన్న వారు ఆలోచించి చూడటం చాలా అవసరం. కొంతకాలం కింద ఇండియన్ ఎయిర్‌లయిన్స్ సమ్మెని అధికారంలో ఉన్న వారు కొందరు విచ్ఛిన్నం చెయ్యగలిగారు. రైల్వేలో సమ్మె మొదలయితే దానిని ఇదే విధంగా ఆపటం అంతతేలిక కాకపోవచ్చు. సమ్మె జరుగదని ఆశించే వారి సంఖ్యే నేడు అత్యధికంగా ఉందంటే అతిశయోక్తి కాదు.

ప్రణాళిక భవిష్యత్తు

—:o:—

రాజకీయాలవలన ఏర్పడిన కొన్ని పరిస్థితులు నేటి ఆర్థిక పరిస్థితులకి దారి తీసి వుండవచ్చు కానీ సామాన్య ప్రజలకి ప్రత్యక్షంగా కనిపించే ధోరణులు రెండే. ఒకటి, అన్ని రకాల వస్తువులూ కరువై పోవటం. రెండవది, వాటి వెలలు అతివేగంగా పెరిగిపోవటం. పెట్రోలు లేక చమురు కొరత ఫలితంగా ప్రపంచం అంతటా సంక్షోభం ఏర్పడింది. దానివలన భారతదేశం అభివృద్ధి ఇంతకి ముందు ఎవరూ ఎదురు చూడని విధంగా దెబ్బ తినగలదు. సాధారణ కాలాలలో కొంత వరకు సర్దుకుపోయే పొరపాట్లు యిప్పుడు భయంకరమైన పరిణామాలకి దారి తీయవచ్చు. ముడి చమురు దిగుమతి కోసమే కాక అన్ని రకాల వస్తువుల దిగుమతికే యిప్పుడు ఎక్కువ విదేశ మారకం కావలసి వస్తోంది. అతి కష్టం మీదతెచ్చుకున్న వాటిని జాగ్రత్తగా వాడుకొనటం అవసరం. ఇంతవరకు దేశాన్నిపాలిస్తున్నవారు తాము అనుసరిస్తూ వచ్చిన విధానాలని కొంత మార్చుకుంటున్నారనిపిస్తుంది. ఈ సందర్భంలో ప్రణాళికా శాఖమంత్రి శ్రీ డి. పి. ధర్ ఉత్తర భారత ఆర్థిక సంఘం సమావేశంలో చేసిన ప్రసంగంలోని కొన్ని అంశాలు కొందరికైనా అయోమయంగా వుండకమానవు. 'ప్రణాళికకి సెలవు' యివ్వటం జరుగుతోందన్న విమర్శ సరికాదన్నట్లే అయన మాట్లాడారు. అయితే, చమురు వెలల హెచ్చింపు వలన ఐదవ ప్రణాళిక వివరాలని తయారు చెయ్యటం కష్టంగా వుందన్నారు. శ్రీ ధర్ ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ప్రణాళిక నిర్మాణం బాగా వుండాలని ఒకవైపు అంటూనే మరొకవైపు పెట్టుబడి కాలాన్ని పెంచటం కాని, పెట్టుబడిని తగ్గించటం కాని మంచిది కాదన్నారు. చమురు వెలలు స్థిరపడేదాకా, విదేశ సహాయం స్వరూపం కొంతయినా బయటపడేదాకా దేశంలో ప్రణాళికలకి సంబంధించిన అన్ని వివరాల విషయంలోనూ సందేహాలు ఉండక తప్పవు.

శ్రీ ధర్ మంచివి కావన్న పరిణామాలు ఎవరూ కోరుకొనకుండానే ఏర్పడవచ్చు. ప్రభుత్వం అనుసరించబోయే విధానాలు ఏ విధంగా వుంటాయో ప్రణాళికాశాఖ మంత్రి చేసిన ప్రసంగాన్ని బట్టి వూహించవలసి వస్తే, అనుమానాలు, భయాలు తగ్గవు.

—:o:—

బరోడా బ్యాంకు రీజినల్ మేనేజరు

విజయవాడ, ఏప్రిల్ 2 : శ్రీ ఎస్. ఎస్. మాస్టర్ బరోడా బ్యాంకు రీజినల్ మేనేజరు బొంబాయి గౌరవార్థం నిన్న సాయంకాలం నటరాజ హోటల్‌లో ఆబ్యాంకుకుచెందిన కాతాదార్ల అతిథేయ సంఘంవారు విందు చేశారు. శ్రీ ఎ. కె. వరదారావు బరోడాబ్యాంకు ఏరియా మేనేజరు హైదరాబాద్ కూడా ఈ విందుల పాల్గొన్నారు. పురప్రముఖులు పెక్కుమంది హాజరైనారు. బ్యాంకు స్థానిక ఏజంటు శ్రీ ఎం. ఎస్. రాజారావు, అకౌంటెంట్ శ్రీ జె. జి. శాస్త్రిగారు అతిథులను శ్రీ మాస్టర్ శ్రీ వరదారావుగార్లకు పరిచయం చేశారు. శ్రీ కొల్లిసురనరసింహమూర్తి స్వాగత—అభినందనలతో విందు ముగిసింది.

—:o:—

వెండి, బంగారం ధరలు

ఏప్రిల్ 2:

బొంబాయి మార్కెట్		
వెండి రెడి	రు.	1235—00
బంగారం	రు.	513—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1200—00
„ 10 గ్రాములు	రు.	12—50

రైల్వేసిబ్బందిసమ్మెప్రతిపాదన ప్రధానమంత్రి తీవ్ర విమర్శ

పరదీప్, ఏప్రిల్ 2 : రైల్వే సిబ్బంది నేటి నుంచి సార్వత్రిక సమ్మె ప్రారంభించే లేదా పని మందకొడిగా చేసే ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న గర్హించారు.

అలాంటి సమ్మెవల్ల దేశంలోని వివిధ ప్రాంతాలకు ఆహార ధాన్యాలు తదితర నిత్యావసర సరుకుల రవాణాకు అంతరాయంకలిగి, జన సామాన్యానికి దెబ్బతగులుతుందని ఆమె అన్నారు.

ఇక్కడ రు. 28 కోట్లు ఖర్చుతోనిర్మించనున్న పరదీప్ రసాయనిక ఎరువుల కర్మాగారానికి శంకుస్థాపన జరిపిన అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

కొత్త రైలు మార్గాలను నిర్మించాలని దేశంలో చాలా ప్రాంతాలవారుకోరుతున్నారని అంటూ, ఇప్పుడు ఉన్న రైల్వే సదుపాయాలను వినియోగించుకోనివ్వనప్పుడు కొత్త మార్గాలను నిర్మించాలని ప్రయోజనం ఏమి ఉంటుందని ఆమె ప్రశ్నించారు.

రైల్వే సిబ్బంది కోరికలను ప్రభుత్వం చేత ఆమోదింపజేయడమే సమ్మె లక్ష్యమని సమ్మె చేయించడానికి ప్రయత్నిస్తున్న వారు అంటున్నారని, ఆ గొంతెమ్మ కోరికలను నెరవేర్చటం ఎవరికీ సాధ్యం కాదని వారికి తెలుసునని కూడా ఆమె అన్నారు.

—:o:—

మౌలాలీ ఆరుబయలు ఖయిదులో ఉత్పత్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 2: దేశంలోని 17 ఆరుబయలు కైదులలో మొట్టమొదటిదయిన హైదరాబాద్ సమీపంలో గల మౌలాలీలోని ఆరుబయలు కైదు 1973—74 లో 1 లక్ష 30 వేల రూపాయలను ఆర్జించింది. ఈ సంపాదన కొద్ది సంవత్సరాలలో నాలుగయిదు లక్షలకు చేరుతుందని భావిస్తున్నారు.

గోడలు, కంచెలు లేని యీ 240 ఎకరాల ఆరుబయలు కైదు ఆవరణలో వరి, గోధుమ, జొన్న, ఆముదం, పొద్దుతిరుగుడు మొదలైన పంటలను వేస్తున్నారు. కూరగాయలు, పండ్ల తోటలు గలవు.

—:o:—

ఫ్రెంచి విమాన అధిపతి హైదరాబాద్ సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2: ఫ్రెంచి విమానదళ ప్రధాన అధికారి జనరల్ క్లాడే డ్రిగాట్ ఆయన సతీమణి మార్చి 31 ఉదయం నగరంలో కొద్ది సేపు గడపటానికి వచ్చినప్పుడు ఆయనకు ఎయిర్ కమొడోర్ కాట్రీ స్వాగతమిచ్చారు. జనరల్ డ్రిగాట్ ఆయన సతీమణి ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీ తిరిగి వెళ్లారు.

చెట్టుకు కారు ఢీ: పాప మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

జహీరాబాద్, ఏప్రిల్ 2: ప్రమాదాన్ని తప్పించుకొనే ప్రయత్నంలో గత శనివారం నాడు ఒక కారు జహీరాబాద్ సమీపంలో ఒక చెట్టుకు ఢీకొన్న ఫలితంగా జబ్బుగావున్న ఒక పాప మరణించగా, మరో అయిదుగురికి గాయాలు తగిలాయి.

జబ్బుతో వున్న పాపను వారు చికిత్సకై హైదరాబాద్‌కు తీసుకు వెడుతూ ండగా యీ ప్రమాదం జరిగింది. టాక్సీలో యిద్దరు స్త్రీలు, ముగ్గురు పురుషులు పాపను చికిత్సకై తీసుకు వెడుతున్నారు. జహీరాబాద్ సమీపానికి కారు వచ్చేటప్పటికి ఒక స్త్రీ అడ్డం రాగా ఆమెను తప్పుకోవాలని డ్రైవరు కారును పక్కకు తిప్పేటప్పటికి, కారు వెళ్ళి చెట్టును ఢీకొన్నదట. జబ్బుతో వున్న పాప అక్కడికక్కడే మరణించింది.

ప్రమాదం సమాచారం అందగానే సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీరేశలింగం వెళ్ళి గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. అయితే గాయపడిన వారి పరిస్థితి ప్రమాదంగా వుండటం చేత వారిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు.

ఉపఎన్నికలకు అభ్యర్థి పత్రాల దాఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 2 : ఇప్పటికి రాజధానిలో అందిన సమాచారాన్నిబట్టి శాసన సభకు ఏర్పడిన ఖాళీలలో ఈ క్రింది నియోజక వర్గాలలో ఆయా అభ్యర్థులు తమ అభ్యర్థి పత్రాలను దాఖలు చేశారని తెలుస్తోంది.

జగ్గయ్యపేట:—

శ్రీమతి నాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ కాం శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు జనసంఘం శ్రీ ఎ. రాజయ్య, శ్రీ ఎం. నాగయ్య శ్రీ సిద్దాకోటేశ్వరరావు, శ్రీ లక్ష్మణ్‌దత్, శ్రీ కె. వెంకటేశ్.

అశ్వారావుపేట:—

శ్రీ కె. వి. కిషన్‌రావు కాం శ్రీ అబ్బూరి సత్తార్. శ్రీ సి. లక్ష్మయ్య, శ్రీ ముక్తేశ్వర్ సింగ్, శ్రీ భగవాన్‌దాస్, శ్రీ వజీరుద్దీన్.

రామన్నపేట:—

శ్రీ రాజరత్నం కాం శ్రీ నరసింహ సి. పి. ఐ శ్రీ రామచంద్రయ్య సి. పి. ఐ ముద్దతుదారు

అలంపురం:—

శ్రీ టి. రాజసేఖర్ రెడ్డి కాం శ్రీ నాగిరెడ్డి, శ్రీ నారాయణ, శ్రీ రామకృష్ణారెడ్డి, శ్రీ వి. కృష్ణారెడ్డి, శ్రీ వీరవసంతులు, శ్రీమతి సరోజినీదేవి.

—:o:—

కొత్తగూడెం, ఏప్రిల్ 2 : బూర్గంపాడు తాలూకాలోని జగ్గారం గ్రామం వద్ద ఆంజనేయులు గుట్ట అనే చోట ఒక ఉగ్రవాదిని పోలీసులు 30న పట్టుకొని ఒక తుపాకిని స్వాధీనం చేసుకొన్నారు.

చిత్ర విచిత్రం
శ్రీధర్

రేసులో డబ్బులు పోయెనే!

చేతనున్న డబ్బును రేసులో కట్టి లక్షలు ఆర్జించాలన్న పేరాశతో జాక్‌పాట్ టిక్కెట్లు కొంటాడు సినిమా నటుడు చలం. ఆతనితో బాటు నటి భారతి కూడా రేసు మైదానానికి వెళ్ళింది. ఇద్దరూ ఆతురతతో, ఆసక్తితో రేసు పందెములను తిలకిస్తారు. తమ గుర్రాలు గెలుస్తాయని, లక్షల జాక్‌పాట్ తమకే వస్తుందని ఆశ పడ్డారు. చివర్లో ఆతను నిరాశ చేశాడు ఎదురు చూచిన జాక్. చలం మొఖం తేలేశాడు. విసుగుతో, విరక్తితో బయట పడ్డాడు. అతన్ని పోదార్చింది భారతి. "నువ్వెక్కడికీ పోతావ్, చూడు, జాక్‌పాట్ కొట్టి చూపిస్తా" నంటూ నిశ్చయించాడు చలం. ఈ రేసు పుదంతం నిర్మాత జి. వి. ఎస్. రాజుకు గాను, అవార్డు విన్నర్ విశ్వనాథ్ రేసు కోర్సులో చిత్రీకరించారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి పథకాలు

(1 వ పేజీ తరువాయి)

లలో గల పాడిపరిశ్రమ కేంద్రాలను పటిష్టం చేయడానికి 55 లక్షల రూపాయలు ఖర్చు పెట్టబడుతాయని ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో ప్రారంభించబడి పూర్తికాక మిగిలి ఉన్న హైదరాబాద్ కేంద్ర పాడికేంద్ర పథకం, సరంగబాగ్గమూడ పథకం 110 లక్షల రూపాయల ఖర్చుతో పూర్తి చేయబడుతాయని ఆయన చెప్పారు.

రాయలసీమలో 150 లక్షల రూపాయల ఖర్చుతో పాంపాడి ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందని, విశాఖ పాడికేంద్రంలో పూర్తికాకుండా ఉండిన పథకాలకు 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టబడుతాయని ఆయన వెల్లడించారు.

అయిదవ ప్రణాళికా కాలంలో 128 లక్షల రూపాయల ఖర్చుతో ఆరు శీతలీకరణ కేంద్రాలు, ఎనిమిది చిల్లింగ్ కేంద్రాలు నిర్మించాలని సంకల్పించబడిందని అధికార ప్రతినిధి చెప్పారు.

పాల సహకార సంఘాలు శక్తిమంతంగా పని చేసేలా చేసేందుగాను సహకార సంఘాలకు కార్యదర్శులను సమకూర్చాలని, వాటాధనం పై బుణాలు పై మూడు సంవత్సరాల పాటు నిర్వాహక సబ్సిడీ యివ్వాలని, చిన్న రకం పరికరాలు సరుకూర్చాలని సంకల్పించబడిందని ఆయన వివరించారు. ఈ పథకం కోసం 33 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

రాష్ట్రంలో యింతవరకు కనుగొనబడకుండా వున్న పాలు బాగా లభించే ప్రాంతాల అన్వేషణకు కూడా అయిదవ ప్రణాళికలో ప్రాధాన్యమివ్వబడుతుందని అధికార ప్రతినిధి చెప్పారు.

భద్రాద్రిలో సీతారాముల కల్యాణోత్సవం: 2 లక్షలమంది యాత్రికుల సందర్శన

భద్రాచలం, ఏప్రిల్ 2 : భద్రాచలంలో నిన్న జరిగిన శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవాన్ని దాదాపు రెండు లక్షలమంది యాత్రికులు చూశారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున శ్రీ సీతారామచంద్రులకు తొమ్మిదిముత్యాలను బహూకరించారు. ఈ ముత్యాలను లక్షలం బ్రాలతో కలిపి పోశారు. మంత్రులు శ్రీ రామచంద్రరెడ్డి, శ్రీ సూర్యనారాయణరాజు, శ్రీ జనారెడ్డి, శ్రీ వెంకట్రావు, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రముఖ అధికారులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

స్టేడియం, 100 గదుల సత్రం

ఇక్కడ కల్యాణ మండపానికి చుట్టూరు. 22 లక్షల ఖర్చుతో నిర్మించదలచిన స్టేడియంకు ముఖ్యమంత్రి వెంగళరావు నిన్న సాయంకాలం శంకుస్థాపన చేశారు. వంద గదులతో నిర్మించే సత్రంకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దేవాదాయ శాఖామంత్రి శ్రీ సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. స్వ. వి

—:o:—

డి. ఏ. పెంచాలని తెలంగాణా ఎన్. జి. వో నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 2 : రాష్ట్ర ఎన్ జి. ఒ. లకు కేంద్ర సిబ్బందితో సమానంగా కరవుభత్యాన్ని, నగర భత్యాన్ని పెంచాలని తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం సచివాలయ శాఖ అధ్యక్షుడు శ్రీ మజీద్ సిద్దిక్వీ 30న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిధుల కొరత దృష్ట్యా ఈ కోర్కెలను యిప్పుడు పరిశీలించజాలమని శాసనసభలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

మేం చేసిన నేరం ఏమిటో ?

ప్రజలెన్నిన ప్రభుత్వ అధికారంలో వుంటే ప్రజల కష్టాలు తీరుతాయని నమ్మకం. అలాంటి పచ్చి నమ్మకాలన్నీ— ఎండ మావులనీ, అధికారం అంటూ చేతికి వచ్చాక— నియంతలైనామంత్రులైనా, ఒక్కలాగేఉంటారనీ, యిప్పుడు నమ్మాలి. అనిపిస్తూంది. మనం చేసిన తప్పేమిటి? అంటూ మొన్న ఇద్దరు కూర్చుని చర్చించు కుంటూంటే— విన్నాను. వాళ్ల చర్చ వినడానికి హాస్యాస్పదంగానే వుంది— వాళ్లు చర్చిస్తున్నది— కల్లు, సారాయి, అంగళ్ళగురించి కనుక. కాని అదే ప్రశ్న మనం ఎవ్వటికో వేయి వచ్చును కదా? అసలు మనం చేసిన నేరమేమిటి— యిలా బాధిస్తూంది ఘనత వహించిన ప్రభుత్వం? అని నిలదీసి అడగాలనిపిస్తుంది. దాని కర్థం? సంఘంలోగే యీ ప్రభుత్వం కూడా,కలదు, కలదు, అనుకోడమేగాని కలదో, లేదో, అన్న అనుమానంకూడా వస్తూంది మిత్రమ.

పోస్టు కార్డుమీద హాకగ పుత్తరాలు రాసుకునే చాన్సుకూడా లేకుండా చేయాలని చూస్తే, యీ ప్రభుత్వం— సాంఘికన్యాయం గురించి మాట్లాడ్డం—దెయ్యం వేదం ఎల్లిస్తున్నట్టుంది! రైలులో సామాన్యుడు ప్రయాణించడానికి సౌకర్యాలు సమకూర్చలేని వీళ్లు ఏడాది ముందు కాపలిస్తే సీటు రిజర్వు చేయించుకునే అవకాశం— యిస్తున్నారట. ఎక్కిన ప్రయాణికుడు సవ్యంగా కాళ్లూ చేతులూ విరుచుకోకుండా చేరవలసిన కాణానికి గమ్యం చేరుతాడో లేదో కాని యీ పిచ్చి మానవుడు మటుకు—ఆశావాదం పెంచుకుని ఏడాది ముందు ప్రయాణం ఊహించు కోవాలి. యీలోగా వస్తే—రిఫం దుకి అవకాశం వుంటుంది! రైలుప్రయాణాలు ఎక్కువగ చేయడం మీది మోజు తగ్గించితేగాని, కుదరదని టిక్కెట్లు పెంచే వీళ్లు— టూరిస్టులా రారండు, అంటూ ఆహ్వానాలు వెదజల్లుతున్నారు. ఎచ్చిన టూరిస్టులలో పామరాన్యులు ఏమనుకుంటున్నారో అధికార వర్గపు చెవికి సోకదు, ఇక్కడ నివాసం ఖరీదు. తిండిఖరీదు అటూ యిటూ తిరగడం ఖరీదు, వినోదం ఖరీదు అంతా ధనికవర్గం వారే భారతదేశం చూడ వస్తారని భావిస్తారెందుకు? అంటున్నారు. మీ ముష్టి వాళ్ల నుంచి మీ హోటలు బాయిస్ దగ్గరినుండి మమ్మల్ని కాపాడండి. కాఫీ అడిగితేలేదంటే చేసే వీళ్లు మేం చెడుతున్నామని తెలిసిగానే మా చుట్టూ తిరిగి మమ్మల్ని బక్కచిక్కణం వదలరేం? సర్వీస్‌కిరేంది టిప్పుల ప్రాధాన్యం? అంటున్నారు. యివేం అక్కర లేదు ఎవరికీ. పాపాలకల్లా ఘోరమైన మూర్తి సామాన్యుడు, ఎంత బరువేసినా, వాడిపోవు విరగదని నమ్మకం., సరదాగా టూర్సీ ఎక్కే అవకాశం లేదు— సరదాగా సినిమా చూసే అవకాశం లేదు. సరదాగా మీరు వెళ్లేపని లేదు. సరదాగా యింట్లో కూర్చునే అవకాశం లేదు. యింక వాడు ఎందుకు బ్రతకడం? తేలిక వుంటే చేసుకోకుండా క్యూలోనో, స్టేషనులో టిక్కెట్టు క్యూలో నిలబడారు. మీ అయిన ఆఫీసుకి వెడితే— వెళు వారికి టిక్కెట్టు కొనడానికి లేదు— అడవాళ్ల క్యూలో నిలబడ్డ స్త్రీ ఆడదానికే కొనాలట— టిక్కెట్టు! మరి ఎవరికోసం కొంటున్నారా— టూవేల్ ఏజెంట్లకి టిక్కెట్లు? తెలుసుకోవాలని వుంది.

మేం చేసిన నేరం ఏమిటో అర్థం కావడం లేదు... ఏమనీ సవ్యంగా సాగక పోవడానికి కారణం ఆకలే అన్నం కాదు. వోపిరి వోటాస్తే ఎదేళ్లు ఏం చేయులేకన్న దీనితో వుండే వారికి కడలిక పుట్టాలంటే— ఏడాదికో ఎలిక వుండాలేమో అనిపిస్తూంది.

పిచ్చి పిచ్చి ప్రపంచం
కె. రామలక్ష్మి

మాడూరి సమస్య

(10రూ. లు బహుమతిపొందినలేఖ)

వానాకాలంలంలో మోకాలి లోతు బురద, వేసవిలో తాగేనీటి కొరత—మా వూరి సమస్య అదే.

వి. వి. వాసు, కేరాఫ్ నల్లిబోయిన రామయ్య, వంగిపురం పోస్టు, వయా పత్తిపాడు, గంటూరు జిల్లా.

నొస్సం కొరత

జనాభా అయిదువేల దాకా కల నొస్సం వ్యాపార కేంద్రంగా కూడా ప్రముఖ మయిన వూరు. మాకు తెలిసినకొరత ఉంటున్నది.

లింగం సుబ్రహ్మణ్యం (శ్రేష్ఠి, నొస్సం కొయిలగుంట్ల తాలూకా, కర్నూలుజిల్లా.

శెట్టిపేట కొరత

(10రూ. లు బహుమతిపొందినలేఖ)

మా ప్రాథమిక పాఠశాలకి స్వంత భవనం లేదు.

కె. వి. వి. సత్యనారాయణ, ఇంటర్ ఫయినల్, బులిపిరన్న కూరుడు, శెట్టిపేట కొప్పూరుతాలూకా, ప. గో. జి.

వలస సమస్య

అన్నీ కొరతలు, సమస్యలు కల మా గ్రామంలో వారు ఎందరో బయట వూళ్లకి వలస వెళ్ళిపోతున్నారు. ఇదీ మా సమస్య.

నిండ్ర దేరింగురాజు, నిండ్ర గ్రామం పోస్టు, వయా నగరి, చిత్తూరు జిల్లా.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

తతస్తస్య గిరేశ్శృంగే
మహేంద్రస్య మహాబలః
హనుమాన్ త్వరయాప్రీతః
పరయా జగ్మ రుత్తమామ్ 1

మహాబలులు హనుమదాదులు వానరులు మహేంద్రగిరి శిఖరం మీద మహా సంతోషంగా కూర్చున్నారు.

(దక్షిణ దిక్కుగా తాము వచ్చినందుకు సీతాదేవి సమాచారం తెలుసుకోడమయింది. కృతార్థుల మయాము.అందరమూ కులాసగా ఉన్నాము. అనేది వారి ఆనందానికి పోషకమయింది.)

ప్రీతిమ న్యాస విశ్వేషు
వానరేషు మహాత్మసు
తం తతః ప్రతిసంహృష్టః
ప్రీతియుక్తం మహాకపిమ్ 2
బాంబవాన్ కార్యవృత్తాంత
మపృచ్ఛ దనిలాత్మజం

వానరులందరూ మహానందంగా కూర్చున్నారు. సాదించుకుని వచ్చాడు కనుక హనుమంతుడు మరీ ఆనందంగా ఉన్నాడు. అప్పుడు జాంబవంతుడు హనుమంతుని విజయ వృత్తాంతం గురించి ప్రశ్నించాడు.

కథం దృష్టా త్వయాదేవీ
శ్రీరాముని దగ్గరకు సమీపం వెళ్ళి చెప్పవలసేది ఏమిటి? ఏది చెప్పరానిది? బుద్ధిమంతుడవు నీవు. కనక అది యావత్తూ యిక్కడ చెప్తే తరువాత ఏమి చెయ్యాలో ఆలోచించి అలా చేద్దాము.

(వినడానికి బాధకంగా ఉన్న విషయం ఏదేనా ఉంటే అది రామునకు చెప్పడమా? మానడమా? చెప్పవలసి వస్తే ఎలా చెప్పాలి? అనేది మనం యిక్కడే ఆలోచించుకుందాము. కనక ఉన్నది ఉన్నట్టు చెప్పు. 'రక్షితవ్యం' అంటే అదీ జాంబవంతుని ఉద్దేశం)

స నియుక్త స్తతస్తేన
సంప్రహృష్టతనూరుహః
ప్రణమ్య శిరసా దేవ్యై
సీతాయై సత్యభాషత 7

జాంబవంతుని మాటలు విన్నాడు హనుమంతుడు. ఆయన శరీరం మహానందముతో పులకరించింది. సీతాదేవిని స్మరించి శిరసా నమస్కరించి తన విజయగాథ చెప్ప నారంభించాడు.

('శిరసా ప్రణమ్య' అంటే తలవంచి నమస్కరించి— అని అర్థం. భయభక్తులకూ విజయానికీ అది సూచన.)

(వ శేషం)

వేలం పాట

(10రూ. లు బహుమతిపొందినలేఖ)

మా ప్రాథమిక పాఠశాలకి స్వంత భవనం లేదు.

కె. వి. వి. సత్యనారాయణ, ఇంటర్ ఫయినల్, బులిపిరన్న కూరుడు, శెట్టిపేట కొప్పూరుతాలూకా, ప. గో. జి.

దినఫలం

3 ఏ 1974 బుధవారం

శక సం. 1896 చైత్ర మాసం 13

★ మేషం : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు.

★ వృషభం : ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. ధార్మికకార్యాలు చేస్తారు.

